ప్రజల మాట ప్రగతి బాట

# ఖానాపూర్ నియోజకవర్గం





ఖానాపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దస్తురాబాద్ : రేవోజిపేటలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



పెంబి : ఇటిక్యాలతండాలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

# అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- బీఆర్ఎస్ నాయకులు
- ఊరూరా ప్రచారం
- ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని విన్నపం

పెంబి, నవంబర్ 16 : అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని జడ్పీటీసీ జానుబాయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇటిక్యాలతండా గ్రామంలో ఇంటింటా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం జన్నారంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభకు రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, రాజు, మహేందర్, బీఆర్ఎస్ నాయకులు భుక్యా గోవింద్, కున్సోత్ విలాస్, గాండ్ల శంకర్, సుతారి మహేందర్, రామారావు, శేఖర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**రేవోజిపేటలో..**

దస్తురాబాద్, నవంబర్ 16 : మండలంలోని రేవోజిపేట గ్రామంలో గురువారం ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

**ఇంద్రవెల్లిలో..**


ఇంద్రవెల్లి, నవంబర్ 16 : బీఆర్ఎస్ మండల నాయకులు మండలంలోని పిప్రి, చిలాటిగూడ, లక్కుగూడ, దేవాపూర్ గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్ మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, మండల కోఆప్షన్ సభ్యుడు మీర్జా జిలానీబేగ్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, ఎంపీటీసీలు కోవ రాజేశ్వర్, మడావి భీంరావ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కనక హను మంత్‌రావ్, ఉపాధ్యక్షులు ఆరెల్లి రాందాస్, మండల నాయకులు గణేశ్ డోంగ్రేపటేల్, కోరెగా సుంగు పటేల్, విజయ్, శివాజీ, ప్రకాశ్, శ్రీనివాస్, నవాబ్‌బేగ్, బాల్‌సింగ్, బాబుముండే, హరిదాస్, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

**ఉట్నూర్‌లో..**

ఉట్నూర్, నవంబర్ 15 : ఉట్నూర్‌లోని ఫకీర్ గుట్ట, రామలింగం పేట్ కాలనీలో జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పుష్పారాణి, అమీనాబీ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా విధంగా పథకాలను కేసీఆర్ ప్రజలకు అందించారని పేర్కొన్నారు. మల్లన్న, వాసు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 16 : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్ పేర్కొ న్నారు. గురువారం నాగపూర్‌లో నాయకులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను కారు గుర్తుకు ఓటు గెలిపించాలని ప్రజలను కోరారు. లింగోజితండా సర్పంచ్ హరి నాయక్, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, మాజీ జడ్పీటీసీ జగ్జీవన్, శ్యాం, బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు కందుకూరి రమేశ్, బహదూర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. నవోదయ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి జాన్సన్ నాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించా లని ప్రజలకు సూచించారు. లక్కారం ఉప సర్పంచ్ కోల సత్తన్న, భూమన్న, మక్బుల్, ముంజం గంగేశ్వర్, భక్తు రాజన్న, బలవంత్, గంగరాజు, తబిత, యాదవ్, కేశవ్, సాజిత సిద్ధిఖీ, అజ్జు, రాజ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే హస్నా పూర్ గ్రామంలో సర్పంచ్ జాదవ్ ఉపేందర్, ఎంపీటీసీ శారద నాయకులతో కలిసి కారుగుర్తుకు ఓటు వేసి, జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రకాశ్, జ్ఞానోబా, రామ్, అజయ్, జాదవ్ వసంత్, మాను, నాందేవ్, రౌఫ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌టౌన్ : మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురేశ్

**ఖానాపూర్‌లో..**

ఖానాపూర్, నవంబర్ 16 : ఖానాపూర్‌లోని 3, 4 వార్డుల్లో కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్ గెలుపునకు ప్రజలు కృషి చేయాలని కోరారు. నాయకులు జన్నారపు శంకర్, సల్ల చంద్రవాస్, గంగేశ్, దేవేందర్, సురేశ్, గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**5వ వార్డులో..**

ఖానాపూర్ టౌన్, నవంబర్ 16 : 5వ వార్డులో కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పరిమి సురేశ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు.



ఇంద్రవెల్లి : మాట్లాడుతున్న గౌరాపూర్ ఎంపీటీసీ కోవ రాజేశ్వర్



ఉట్నూర్‌రూరల్ : నవోదయ నగర్ గ్రామంలో కరపత్రాలు పంచుతున్న నాయకులు



ఉట్నూర్ : ఇంటింటికీ కరపత్రాలను పంచుతున్న నాయకులు

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు

ఇంద్రవెల్లి, నవంబర్ 16 : మండలంలోని పోలింగ్ కేంద్రాలను జనరల్ ఎన్నికల పరిశీలకులు గోపాలకృష్ణన్ పరిశీలించారు. గురువారం ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో, కెస్లాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రాలను ఆయన రెవెన్యూశాఖ, పోలీస్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పోలింగ్‌కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలతోపాటు వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోడలపై అంటించిన ఓటరు జాబితా, పోలింగ్‌కేంద్రం నంబర్లు, గదులను పరిశీలించారు. అనంతరం ఓటర్లు ఓట్లు వేయడానికి వచ్చే మార్గాలతోపాటు పోలింగ్ కేంద్రంలో వచ్చిపోయే దారుల గురించి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రంలో కల్పించిన విద్యుత్ సౌకర్యం, తాగునీటి, మరుగుదొడ్లు, ఇతర వసతులపై ఆరా తీశారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఆర్ఐ మెస్రం లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ అచ్‌పత్‌రావ్, ఇంద్రవెల్లి జీపీ ఈవో సంజీవరావ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న జనరల్ ఎన్నికల పరిశీలకులు గోపాలకృష్ణన్

# బహిరంగసభను విజయవంతం చేయండి

కడెం, నవంబర్ 16 : జన్నారంలో శనివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బహిరంగ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం కడెంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్‌హైమద్, వైస్ ఎంపీపీ శ్యాం సుందర్, నాయకులు భూక్యా బాపురావు, కొంపురం లక్ష్మణ్, స్టీఫెన్, బోయిని మంగ, ఆజాం, రామాగౌడ్, కలీం, గౌసొద్దీన్, హసీబ్, జాడి నర్సయ్య, కోల నరేశ్, బొర్లకుంట రాజేశ్, కల్లెం తిరుపతిరెడ్డి, చెన్ను మల్లేశ్, వన్నెల సత్తన్న, శనిగారపు రాజేశ్వర్, సుద్దాల జగన్, శివయ్య, గంగాధర్, రమేశ్, వేణునాయక్ పాల్గొన్నారు.



కడెం : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు